చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి - మంత్రి అనిత

విశాలాంధ్ర – పాయకరావుపేట. చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయ కరావుపేట పట్టణంలోని చేనేత సహకార సంఘాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా జమదాని చీర్ల చేనేత కార్మికులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ జమదాని చీరలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వారి శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొంది స్తున్నామన్నారు. జమదాని చీరలు నేయటం కళాకారుల ప్రతిభకు నిదర్శనమన్నారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా చేయూత నందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారి స్తామన్నారు. చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

గొల్లపల్లి నాగును సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర – పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులుగా నియ మితులైన గొల్లపల్లి నాగును ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప ట్టణ మాజీ అధ్యక్షులు మ జ్జూరి నారాయణరావు, కలిగట్ల శ్రీను, సఖిలేటి నాగేశ్వ రరావు, కే.వి.స త్యనారాయణ, పడాల కోటి, గంట థామస్, విశ్వనా థన్ బాబ్జి, ఎల్లపు భద్రం, అడపా మనీష్, నారాయణ, రా జు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ యూనిట్ ఇంచార్జిగా వంకా హరి

విశాలాంధ్ర – పాయకరావుపేట. తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ గా మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన వంకా హరి నియమితులయ్యారు. మండలంలోని వెంకటనగరం, పాల్మాన్ పేట పంచాయతీలకు యూనిట్ గా హరిని నియమించారు. యూనిట్ ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు హరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు.

ఎస్ఈజెడ్‌కు భూములు ఇచ్చేది లేదు : తేగెసి చెప్పిన రైతులు

విశాలాంధ్ర – కె కోటపాడు : ఈ మండలం అర్లి చింత ^పాలెం గరుగుబిల్లి గుల్లేపల్లి గ్రామాలకు చేందిన రైతులు ఎస్ ఈజెడ్‌లకు భూమి ఇచ్చేది లెదని అయా గ్రామా లకు చేందిన రైతులు బుధవారం తెగేసి చేప్పారు, కోటపాడు పాత విజయ సినిమా హల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కు రైతులు భూములు ఇవ్వ బోమని వ్యక్తిగత ధరఖాస్తులు సమర్పించారు. తహశీల్దార్ రైతులను ఒ ప్పించే ప్రయత్నం చేసిన ఎట్టి పరిస్థితుల్లోనూ భూము లు ఇవ్వ బోమని రైతులు స్పష్టం చేశారు. కొంతసేపు పోలీసులకు రైతులకు వాగ్వివాదం జరిగింది. రైతులకు తెలియకుండా రెవిన్యూ అదికారులు రహస్య సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు . వీరికి మద్దతు గా సిపిఎం కేంద్ర కమిటీసభ్యులు,కె,లోకనాదం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన్ బాబు గీతకార్మికసంఘం జిల్లా కార్యదర్శి యర్రాదేముదు ఇర్లే నాయుడు బాబు గాడి ప్రసాద్ మద్దతుగా మాట్లాడారు. ఎస్ ఈ జెడ్ లకు భూ కేటాయింపులు చేయడాన్ని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని లోకనాథంం తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఎ పాత్రుడు రుత్తల గోవిందు బోళం సూరిబాబు ములగపాక సోమేష్ తాళ్ళ నాగేష్ తాళ్ళ పైడిరాజు కక్కల యాతనాయుడు కక్కల నాయుడు సీముసు దేముదు సీమురు రాము రుత్తలమంగ తో పాటు అదికసంఖ్యలో మహిళలు రైతులు పాల్గొన్నారు.

బతుకుతెరువు కోసం ప్రమాదపుటంచున ప్రయాణం

విశాలాంధ్ర , అచ్యుతాపురం : పాపం కూలీలు తమ కుటుం బాలను వదిలి రాష్ట్రాలు దాటి వచ్చి బతుకుతెరువు కోసం ఇ లా ప్రమాదం అంచున ప్రయా ణం చేస్తున్నారు. స్థానిక సెజ్ లోగల పరిశ్రమల లో పనిచేయ దానికి కాంట్రాక్టర్ కూలీలను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తారు. తీసుకువచ్చిన కూలీలను కాం ట్రాక్టర్ పరిశ్రమలకు వాహనాలలో ప్రమాదమని తెలిసిన నిబం ధనలకు విరుద్ధంగా ప్రతి రోజు గుంపులుగా తరలిస్తున్నారు. అధికా రుల తనిఖీలు లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఆడిందే ఆట పాడింది పాటగా సాగుతుంది . కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని పలు వురు డిమాండ్ చేస్తున్నారు .

పశువులకు టీకాలు తప్పక వేయించాలి

ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.ఉషాకుమారి

విశాలాంధ్ర– సబ్బవరం: సంకర జాతి పశువులకు ఉచిత థైలీరి యా వ్యాధి నివారణ టీకాల తప్పక వేయించాలని సబ్బవరం ఏరియా పశు వైద్యశాల సహా య సంచాలకులు డా.కె. ఉషాకు మారి తెలిపా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బవరం ఏరి యా పశు వైద్య శాల పరిధిలోని అన్ని గ్రామాల్లో 3 నెలలు వయసు దాటిన సంకర జాతి పశువులన్నిటికీ ఉచితంగా థైలీరియా వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు సబ్బవరం ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.కె. ఉషాకుమారి ఒక ప్రకటనలో తెలి పారు. ఇందులో భాగంగా బుధవారం అంతకా పల్లి, బోదువల స గ్రామాల్లో టీకాల కార్యక్రమం నిర్వహించి 185 సంకర జాతి పశువులకు టీకాలు వేయడం జరిగిందని సబ్బవరం మండలం పశు వైద్యాధికారి డాక్టర్ అరుణ తెలిపారు.

పలు గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని అసకాపల్లి, గొల్లలపాలెం, గుల్లేపల్లి, అయ్యన్న పాలెం పంచాయతీల్లో బుధవారం సుపరిపాలన తొలి అగడు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మ న్,పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని టిడిపి నేతలతో కలిసి ఇంటిం టికి వెళ్లి మహిళలతో సంక్షేమ పథకాలు ఎలా అందు తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన గ్రామాల ప్రజల తో ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై ప్రభుత్వం అందిస్తున్నన్న సంక్షేమ పథ కాలు అందుతున్నాయా? లేదా? అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపరి పాలన తొలి అడుగు కార్యక్ర మం వందశాతం పూర్తిచేసిన బూత్ ఇన్చార్జిలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నేత గండి వంశీదీప్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి భరికాన సాయినాధరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలు నాయుడు , మాజీ సర్పంచ్ కరణం రామనాయుడు , చల్ల అప్పలనాయుడు, కర్రి బంగారు నాయుడు, గవర అప్పారావు, ఈపు అప్పలరాజు, బొండా రాజు, కస్టర్ ఇంచార్జ్ లు దాసరి వెంకట రమణ, రేసుపూడి రమణ, ఆకుల గణేష్, బలిరెడ్డి అప్పారావు, అసకపల్లి టీడీపీ అధ్యక్షులు తలారి పెంటారావు తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనకే పరిమితం

ఇంకా ప్రారంభం కాని అన్నా 'క్యాంటీన్' పనులు

ఫైల్ ఫొటో

విశాలాంధ్ర చోడవరం : పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజల ఆకలి తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చోడవరంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల పంచాయితీ స్థలంలో శంకుస్థాపన చేశారు. ఈ ప్రక్రియ జరిగి నెల రోజులు దాటినను, నేటికీ క్యాంటీన్ పనులు ప్రారంభానికి నోచుకోపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అధికార తెలుగుదేశం ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న 63 అన్నా క్యాంటీన్ల జాబితాలో చోడవరంలో ఏర్పాటుకు నిధులు విడుదల చేశారు. దీంతో ఎమ్మెల్యే రాజు ప్రభుత్వ నిధులు తో చేపట్టనున్న అన్నా క్యాంటీన్ తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాటిల్లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం, రైతు బజారు పునః నిర్మాణ కార్యక్రమం చకచకా సాగుతున్నను, అన్నా క్యాంటీన్ పనులు ముందుకు సాగకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక హెూటల్ యాజమాన్యాల వారు అడ్డుకుంటున్నారని కొందరు చెబుతుంటే, సాయిరాం హెూటల్ యాజమాన్యం, ఆటో స్టాండ్ వాళ్లు అన్నా క్యాంటీన్ ఏర్పాటు ను అడ్డుకుంటున్నారని మరికొందరు చెబుతున్నారు. దీనిపై మౌనం వహిస్తున్న ఎమ్మెల్యే తీరుపై ప్రజా, మహిళ సంఘాలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నాయి,పేదల ఆకలి తీరేది ఎన్నడు అని ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా జ్యోతి కుమార్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -యస్ .రాయవరం : జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ లింగంపల్లి జ్యోతి కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోకులపాడు గ్రామంలోని ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి జ్యోతి కుమార్ చేత కేక్ కట్ చేయించి పంచడం జరిగింది. తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి వైసిపి నాయకులు నాగనబోయిన శ్రీను, సింహాద్రి టిడిపి నాయకులు వంగలపూడి గోవిందు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురక్ష ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా 120 మంది పైగా వైద్య పరీక్షలు లో భాగంగా బీపీ షుగర్ వంటి పరీక్షలు చేయడం జరిగింది. అందులో 15 ఆరోగ్యశ్రీ సంబంధించి కేసులను గుర్తించమని వారికి ఉచితంగా వైద్యం చేస్తామని సురక్ష హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తేటకాయల అరవింద్ ,దాసరి ప్రసాదు, మాలెం రాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో తగలబెడుతున్న సంపద

విశాలాంధ్ర – పాయకరావుపేట: చెత్త నుండి సంప ద త యా రు చేయాలని, తద్వారా వచ్చిన సంపదతో పంచాయితీలు ఆర్థికంగా బలోపేతం చెందాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ పాయకరావుపేటలో మాత్రం పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు కనిపిస్తుంది. లక్షలు ఖర్చుపెట్టి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మించినప్ప టికీ, దాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించటం లేదు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా పాయకరావుపేట గ్రామంలో పంచాయితీ పారిశుధ్య సిబ్బంది ఉన్నప్పటికీ పారిశుధ్యం అంతంత మాత్రమే ఉంది. ఇది ఇలా ఉంటే గత ఐదు రోజులుగా గ్రామంలో సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద పోగుచేసి పారిశుద్ధ్య సిబ్బంది తగలబెడుతున్నారు. ఒకపక్క చెత్త నుండి సంపద తయారు చేయవచ్చని, మరోపక్క చెత్తను ఇస్తే సరుకులు ఇస్తామని ప్రభుత్వం పదేపదే చెబుతుంటే, పాయకరావుపేట లో మాత్రం చెత్తను చెత్త లాగే చూసి తగలబెట్టేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లవరాజును వివరణ కోరగా చెత్తను తగలపెట్టవద్దని సిబ్బందికి తెలియజేశామని, మరలా తగల పెట్టకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చింతపాక రోడ్డుకు ఎమ్మెల్యే రాజు 18న శంకుస్థాపన

విశాలాంధ్ర , బుచ్చయ్యపేట : మండలంలోని చింతపాక జంక్షన్ నుండి గున్నం పూడి రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణా నికి ఈనెల 18 న చోడవరం శాసన సభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు చింతపాక గ్రామంలో శంకుస్థాపన చేయను న్నారని చింతపాక కూటమి నాయకులు కలిమి శ్రీను తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం తో యర్రవాయ ప్రాంత ప్రజలకు మండల కేంద్ర బుచ్చయ్యపేటకు నియోజకవర్గ కేంద్రం చోడవడానికి ప్రధాన రహదారిగా ఎంతగానో ఉపయోగపడుతుందని గత ఐదు సంవత్స రాల నుంచి పెద్ద పెద్ద గొయ్యలతో చిన్నపాటి వర్షానికే గోతులలో నీరు చేరి రాకపోకలకు దుర్భర పరిస్థితి నెలకొనడంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఎమ్మె ల్యే దృష్టికి చింతపాక గ్రామ కూటమి నాయుకులు తీసుకెళ్ల దంతో ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

18 న విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర– సబ్బవరం: మండలంలో సబ్బవరం-01 సెక్షన్ పరిధి లోని 33/11కేవీ సబ్బవరం సబ్ స్టేషన్ పరిదిలో 11కేవీ పీడర్స్ కొత్తగా 33కేవీలైన్ వర్క్ కారణంగా 11కేవీ సబ్బవరం ఫీడర్ కేవీ ఇవ్వడం జరగుతుంది. కావున ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు విద్యు త్ అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం జోడుగుళ్ల . పెద నాయుడుపాలెం, గొల్లలపా లెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం గ్రామాలు పరిధిలోని విని యోగ దారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

ఊరటనిచ్చిన భారీ వర్షం

విశాలాంధ్ర , బుచ్చయ్యపేట : మండలంలోని పలు ప్రాంతాలలో బుధవారం సాయంత్రం భారీ వ ర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. సాయంత్రం 3.30 గంటల నుంచి ఆరు గంటల వరకు కురిసిన వర్షా నికి జనం ఉపశమనం పొందారు. ఇటీవల ఎండ తీవ్రత, ఉక్కపోతకు అల్లాడిన జనం తాజా వర్షానికి ఊరట చెం దారు. ఎండల వల్ల వరినారుమడులు, ఆకుమడులు నీటితడులు అందక ఎండిపోతున్నాయి. వర్షాలు పడితే గానీ ఊపిరిపోసుకోలేవని రైతులు దిగాలు చెందారు. ఈ క్రమంలో ఆదివారం సా యంత్రం కురిసిన వర్షానికి రైతుల్లో ఆశలు చిగురించాయి. వారం రోజుల పాటు వర్షాలు పడితే పంటలకు నీటితడులు అంది గడ్డు పరిస్థితిని దాటవచ్చునని రైతులు చెబుతున్నారు. వరినాట్లు, వ్యవసాయ పనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. వర్షం కారణంగా వాతావరణం చల్లబడడంతో మండల ప్రజలు ఉక్కపోత, వేడిమి నుంచి ఉపశమనం పొందారు.

రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన అక్కరమాని వెంకటరావు

బుచ్చయ్యపేట విశాలాంధ్ర న్యూస్: మండలంలోని ఆర్ శివరా మపురం గ్రామానికి చెందిన కుటుంబం గత నెలలో విశాఖపట్నంలోని జరిగిన రోడ్డు ప్రమాదం లో భార్య ను కోల్పోయి తీవ్రంగా గాయ పడిన వికలాంగుడైన క్షతగాత్రుడుని విశాఖ జి ల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కరమాని వెం కట్రావు పరా మర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం తో పాటు కొంత కిరాణా సామా గ్రిని అందించినట్టు తెలిపారు

సొసైటీని లాభాల బాట పట్టిస్తా

విశాలాంధ్ర – కె కోటపాడు : స్థానిక పిఎసిఎస్ ను లాభాల బాట లో నడిపిస్తానని పర్సన్ ఇన్చార్జిగా నియమితులైన చీపురుపల్లి రామారావు అన్నారు. బుధవారం కె కోటపాడు పీఏసీఎస్ లో త్రీ మెన్ కమిటీగా నియమితులైన పర్సన్ ఇన్చార్జి చీపురుపల్లి రామారావు సభ్యులు రుద్ర ఈశ్వరరావు దొగ్గ వెంకటరావుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తమపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవికి సిఫార్సు చేశారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ జురెడ్డి రాము కసిరెడ్డి అప్పలనాయుడు సబ్బవరపు రామానాయుడు సొసైటీ సొసైటీ కార్యదర్శి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

107 కోట్లతో యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధి

- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

విశాలాంధ్ర,యలమంచిలి యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి 107 కోట్లు వెంటనే సాంక్షన్ చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలో రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ పర్యటించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబు, నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు లతో కలిసి మంత్రి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక రామాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. నియోజవర్గంలోని ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించి అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 7వ వార్డులో ఇంటింటా తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. స్థానిక మహిళలు త్రాగునీటి డ్రైనేజీ వంటి సమస్యలతో ఇబ్బందులు పడుకుందామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు వెంటనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందన్నారు. అయినప్పటికీ అనుభవ సాలి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని అధిగమిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లల్లో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. యలమంచిలి మున్సిపాలిటీలో 107 కోట్ల రూపాయలతో త్రాగునీటి పథకాన్ని. రెండు కోట్ల వ్యయంతో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. టిడిపి సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఎమ్మెల్యే గెలుపుతో నియోజకవర్గంలో టిడిపి వారికి సమచిత స్థానం లేదని మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కోపరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాజన్న రమేష్, జిల్లా అధ్యక్షులు తాతబాబు, నియోజకవర్గ పరిశీలకులు జగన్నాథం, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, మాజీ జెడ్పిటిసి చైర్మన్ లాలం భవానీ భాస్కర్, లాలం కాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు, పట్టణ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, నాలుగు మండలాల అధ్యక్షులు సన్యాసినాయుడు, లాలం భరత్, తులసీరామ్, కౌన్సిలర్ రామకృష్ణ, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోసానికి ప్రతిరూపం వైకాపా : దుయ్యబట్టిన దేశం నాయకులు

విశాలాంధ్ర , కె కోటపాడు : ఐదు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలను లూటీ చేసి మోసపు మాటలతో పరిపాలన సాగించిన వైకాపా ఇప్పుడు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా దుయ్యబట్టారు. బుధవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు . రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ సంఘం డైరెక్టర్ రొంగలి మహేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో పెన్షన్ పెంపు దీపం పథకం తల్లికి వందనం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించినవే కాకుండా అన్న క్యాంటీన్ డీఎస్సీ నిర్వహణ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం తదితర అనేక కార్యక్రమాలు ఈ సంవత్సర కాలంలో ఏర్పాటు చేయడం వైసిపి వాళ్ళకి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇంటింటి కొళాయిలు వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా ఎంత అధ్వాన్నంగా చేశారో ప్రజలు గమనించారన్నారు. మోసపు మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నా ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2029 లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యం అని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు సబ్బవరపు రామనాయుడు కసిరెడ్డి అప్పలనాయుడు చీపురుపల్లి రామారావు పూడి నారాయణమూర్తి రుద్ర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో ఓ మోస్తరు వర్షం.

విశాలాంధ్ర - చోడవరం : జూలై 16, చోడవరంలో బుధవారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురవడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. "చుట్టం లా వస్తావే చూసెల్లిపోతావే " …. అంటూ సినిమా పాటలాగే ఒకచోట వాన మరోచోట వేడి వాతావరణం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతాంగం ఇప్పటికే 90% పైగా వరి ఆకులు పోసేశారు. సుమారు 20 రోజుల క్రితం తేలికపాటి వర్షపు జల్లులు తో తొలకరి ప్రారంభమయ్యిందేమోనని రైతాంగం ఆశతో వరి ఆకులు పోశారు. ఆ తర్వాత వేసవిని తలపించే విధంగా ఎండలు కాస్తుండడంతో బోర్లు కింద తప్ప మెట్ట ప్రాంతాలలో వరి ఆకును బతికించేందుకు రైతాంగం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ 'వర్షం' … సినిమా చిత్రంలా ఒకచోట ఉంటే, మరొకచోట లేకపోవడంతో రైతన్నలు మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయ సీజన్ మొదట్లోనే వాతావరణం ఈ విధంగా ఉంటే ముందు ముందు ఎలా ఉంటుందోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

నియోజకవర్గంలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట. పాయ కరావుపేట నియోజకర్గంలో నిరుద్యోగ యువతకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రానున్నాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మండలంలోని సత్యవరం గ్రామంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి అనిత సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సత్యవరంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఉపాధి నిధులు రూ. 16 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఊర కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ లక్షల కోట్ల పెట్టుబడుల తో నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా టాయ్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. గ్రామంలో పెదిరెడ్డి వెంకటేశ్వరరావు సుమారు రూ.15 కోట్ల అప్పులు చేసి పరా రైన విషయాన్ని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను మోసం చేసిన వారిపై పోలీసులు కేసు లు నమోదు చేసినట్లు చెప్పారు. చట్టపరంగా కఠినంగా శిక్షించి, ప్రజలకు న్యా యం చేస్తామన్నారు. గ్రామంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తికి ట్రై మోటారు సైకిల్ కొనిస్తానని మం త్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లాలం కాశి నాయుడు, చించలపు ప్రదీప్, పెదిరెడ్డి చిట్టిబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, యాళ్ళ వరహాల బాబు, బొంది కాశీ విశ్వనాథ్, వంకా వెంకటరమణ, దేవవరపు రాజుబాబు, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, చిక్కాల శ్రీని వాసరావు, చింతకాయల రాంబాబు, మల్లపురెడ్డి రమాకుమారి, దేవవరపు ఆనంద్ కుమార్, జూరెడ్డి ప్రసాద్, కీర్తి సీతారాం, పెదిరెడ్డి శ్రీరాములు, వడ్డాది వాసు, కట్టా శ్రీను, బొలిశెట్టి నాగేశ్వరరావు, కంచి మాణిక్యం, సిధిరెడ్డి నాగేశ్వరరావు, ఏనుగుల చిన్న, సఖిలేటి నాగేశ్వరరావు, బండారు రాంబాబు, కూలి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ రామచంద్రరావు

విశాలాంధ్ర- సబ్బవరం : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సబ్బవరం సిఐ జి. రామచం ద్రరావు సూచించారు.మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల ను ప్రేమిస్తూ, సమాజ హితాన్ని కోరే ప్రతి కార్యక్ర మంలో పాలు పంచుకోవాలని, మాదకద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని, తద్వారా ఆరోగ్యం భారతదేశాన్ని నిర్మించాలని అన్నారు. అనంతరం విద్యార్థు లను చైతన్య పరిచే అనేక అంశాలను సోదాహరణగా వివరిస్తూ, డ్రగ్స్ మరియు రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ చట్టాల పైన, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శంకర్ ,సత్యనారా యణ, రతన్ ప్రకాష్, ఎంవీ రామకృష్ణ, జాతీయ సేవాసమితి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గణేష్ లెక్కల పాల్గొన్నారు..

తిమ్మరాజుపేట నుండి షిరిడి యాత్ర

విశాలాంధ్ర , అచ్యుతాపురం , యలమంచిలి నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తనకాల అనం తరావు ఆధ్వర్యంలో తిమ్మరాజుపేట గ్రామంలో షిరిడి యాత్రకు భక్తులు వెళ్తున్నారు . బుధవారం తిమ్మరాజుపేట భక్తుల షిరిడి యాత్రను ప్రముఖ వ్యాపారావేత్త శిలపరశెట్టి పరమేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా తనకాల అనంతరావు మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దర్శనానికి సైకిల్ పై ప్రతి సంవత్సరం వెళ్లే వారిని , ఈ సంవత్సరం రైలులో గ్రామంలో మహిళలను షిరిడీ యాత్రకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో శరగడం జగ్గారావు , ఆదారి శివ అప్పలనాయుడు , ఆదారి హరినాథ్ , బీశెట్టి అప్పలనాయుడు , మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తక్షణమే రద్దు చెయ్యాలి

కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి అప్పలరాజు

విశాలాంధ్ర - చోడవరం : జూలై 16, స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో పేద, మధ్య తరగ తి బ్రతుకులు మంట కలిసే ప్రమాదం ఉందని, తక్షణమే వాటి ఏర్పాటు రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో సమావేశమైన కార్మిక, కర్షక నాయకుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఖరీదును వినియోగదారులే భరించాలని, సింగిల్ ఫేజ్ మీటరు ఖరీదు రూ.8,927లు, త్రి ఫేజ్ మీటరు ఖరీదు రూ.17,286లు. ఈ మొత్తాన్ని 93 నెలలు పాటు, నెల వారీ బిల్లులతో బాటు అద నంగా చెల్లించాల్సి వస్తుందన్నారు. విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండే సమయాల్లో ఎక్కువ చార్జీ వసూలు చేస్తారని, వేసవి కాలంలో ఈ దోపిడీకి హద్దు, పద్దు వుండదని, దీని ప్రభావం బిల్లులపై పడుతుందని తెలిపారు. ఉదాహ రణకు ఇప్పుడు రూ? 500 వచ్చే బిల్లు రూ? 2,500 లు, పైగా పరిమితం లేని రూపాయల్లో పెరుగు తుందని తెలియజేశారు. ఈ స్మార్ట్ మీటర్లు అన్నీ ప్రీ పెయిడ్ మీటర్లు అని, మనం సెల్ ఫోన్ మాదిరిగా ముందుగానే రీచార్జీ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పుడున్న మీటర్లు తీసే సి ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తే అందులో మనం చేసుకున్న రీచార్జి పూర్తవగానే మన ఇంటికి విద్యుత్ సరఫరా ఆగిపోతుందని తెలిపారు. వాడుకున్న విద్యుత్‌కు బిల్లు చెల్లించడం కను మరుగై, ముందుగానే డబ్బులు చెల్లించాల్సి వ స్తుందని, ఇప్పుడున్న మీటర్ల వలన మనం ఎన్ని యూనిట్ల కరెంటు వాడుకున్నామో, ఏరేటు ప డుతున్నదో తెలుస్తుందని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీ టర్లలో ఎన్ని యూనిట్లు వాడుకున్నామో, ఏ ధరకు లభిస్తున్నదో వినియోగదారులకు తెలియదన్నారు. ఈ మీటర్ల ఖరీదుతో పాటు దా ని రిపేరికి అయ్యే ఖర్చులు, అనుబంధంగా వాడే పరికరాల ఖర్చును కూడా వినియోగదారుడే భరించాలని, ఈ నేపథ్యంలో ఈ స్మార్ట్ మీ టర్లు అన్ని విధాల ప్రజలకు చాలా నష్టదాయకమని, మన ఇళ్లకు బి గించాలనుకుంటున్న ఈస్మార్ట్ మీటర్లను వ్యతిరెకిద్దామని తెలిపారు.

నాగులాపల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా

విశాలాంధ్ర -మునగపాక: మండలంలోని నాగులాపల్లి గ్రామంలో విలువైన పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైంది.స్థానిక కూ టమి నాయకుని కనుసన్నల్లో పంచాయతీ కార్యదర్శి సారథ్యంలో దర్జాగా భూ దందా సాగడం విశేషం.నాగులాపల్లి పంచాయతీ స్థలంలో షాపుల నిర్మాణం చేపట్టింది.ఈ షాపుల ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది.ఈ షాపుల వెనుక గ్రామానికి సంబంధించి ప్రధాన డ్రైనేజీ ఉంది.గ్రామంలో మురుగు నీరు అంతా ఈ కాలువ గుండా ప్రవహించి సాగునీటి కాలువలో కలుస్తుంది.ఈ కాలువ నిర్వహణ కోసం గత మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కర్ కొంత స్థలాన్ని విడిచి పెట్టడం జరిగింది.ఈ స్థలంపై కూటమి నాయకుని కన్ను పడింది.అంతే అక్కడ రాత్రికి రాత్రే పునాదులు లేచిపోయాయి.కాలువ నిర్వహణ కోసం వదిలేసిన స్థలంలో నిర్మాణం ఏంటి అంటూ ప్రస్తుత సర్పంచ్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్న ఈ నాయకుని వైఖరిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శి పై కూడా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పంచాయతీ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు.

జగన్మోహన్ రెడ్డి ది నీచ చరిత్ర

హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ది నీచ చరిత్రని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. రప్పా రప్పా అని వైసీపీ నేతలు అనడాన్ని జగన్ సమర్థిస్తున్నారని ఫైరయ్యారు. పాయకరావుపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పై, వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టాయని తెలిపారు. కానీ జగన్ కు ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అనిత అన్నారు.

కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు విఫలం

వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి మలసాల భరత్ కుమార్

విశాలాంధ్ర, కశింకోట: కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు విఫలమయ్యాయని నియోజవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ కూటమి ప్రభుత్వ తీరుపై విరుచుకు పడ్డారు. మండలం లోని తాళ్లపాలెం గ్రామం అరబిందో ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వై ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటిమి ప్రభుత్వం సంవత్సరకాల పాలనలోనే రాష్ట్రంలో వారి పాలనా తీరుపై సర్వత్ర వ్యతిరేకత వ్యాపించింది అన్నారు. అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందటం లేదని విమర్శించారు. గ్రామాల్లో కమిటీలు వేయడం జరుగుతుంది అన్నా రు, పింఛన్ అర్హత వున్నా ఇవ్వలేదు అని పలువురు అంటున్నారు, ప్రతి కార్యకర్త కు న్యాయము చేయడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ తీరు అవినీతి మయం అయ్యింది అన్నారు. రాష్ట్రం రోజు రోజుకు అప్పుల్లో కూరుకు పోతుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం అవినీతి రాష్ట్రంగా మారిందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా, జిల్లా అధికార ప్రతి నిధి మళ్ల బుల్లి బాబు, ఎం పి పి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ లు పెంట కోట జ్యోతి శ్రీను, నమ్మి మీణా గణేష్, గొల్లవిల్లి శ్రీను, కరక సోము నాయుడు, ఎంపీటీసీ లగిశెట్టి భవాని గణేష్ ,వై ఎస్ ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తగరం పూడి నూక రత్నం, మండల యువజన విభాగం అధ్యక్షులు నీటి పల్లి దివాకర్ ,చిన్ని వల్లభ నారాయణ రావు, ఇందల మునిలి నాయడు, వియ్యపు బూలోక నాయడు సర్పంచ్ లు, ఎం. పి. టి సిలు, వై ఎస్ ఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతిపత్రం

విశాలాంధ్ర, యలమంచిలి, : మున్సిపల్ కార్మికుల సమస్యల పైన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యం లో యలమంచిలి మెయిన్ రోడ్డు పైన పాదయాత్రలో వినతిపత్రం ఇవ్వడం జరిగిం ది. ఈ సందర్భంగా కార్మికులు సమస్యలన్నీ కూడా ఆయన దృష్టి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో సమస్య లు పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు ప్రధానంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ సంక్షే మ పథకాలు మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులు అందరికి అమలు చేయాలని కాం ట్రాక్ట్ కార్మికులం దరికీ కూడా స్కిల్ అండ్ సెమీ స్కిల్ అమలు చేసి వేతనాలు పెంచా లని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని తదితర సంస్థలపై యలమంచిలి పాదయాత్రలో ఆయనకు విన తిపత్రం జరిగింది దీనిపై ఆయన సాను కూలం గా స్పందించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్య దర్శి గని శెట్టి ఏసుదాస్, కార్మిక నాయకులు పి సూరిబాబు, టి సోంబాబు, టి శ్రీను తది తరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విష జ్వరాలపై స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర నాతవరం : నాతవరం మం డలం పరిధిలోని , గుమ్మడిగొండ, చమ్మచింత, మాధవనగరం తదితర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గ్రామ ప్రజలు విష జ్వరాల ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్పీకర్ శ చింతకాయల అయ్యన్నపాత్రుడు తక్షణమే స్పందించారు.గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలపై సమాచారం అందిన వెంటనే ఆయన వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి, నాతవరం మండలంలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధాలు పంపిణీ చేయాలని, గ్రామస్థులు మరింతగా అవగాహన కలిగి ఉండేందుకు జాగ్రత్తలపై బోధన నిర్వహించాలని సూచించారు.ఆయన ఆదేశాల మేరకు బుధవారం నాతవరం గ్రామంలోని రామాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపస్ ఏర్పాటు చేయగా, అలాగే గుమ్మడిగొండ, చమ్మచింత, మాధవనగరం వంటి గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహిం చబడ్డాయి.ఈ మెడికల్ క్యాంపులకు డీఎంహెచ్ఓ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్వో డా. వీరజ్యోతి, డిపిఎమ్ఓ డా. ప్రశాంతి, ఎంఆర్ఓ వేణుగోపాల్, డీఐఓ డా. చంద్రశేఖర్, డా. ఎస్తేరు రాణి వంటి వైద్యాధికారులు హాజరై మెడికల్ టీమ్‌లను సమన్వయం చేశారు. జ్వరం లక్షణాలు ఉన్న గ్రామస్తులను పరీక్షించి తగిన మందులు అందిం చారు. అలాగే విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సవివరంగా సూచనలు అందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వైద్య అధికారులకు, సిబ్బందికి కూడా గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నిరంతర అధ్యయనానికి యువత సిద్ధం కావాలి

ఈఆర్‌సీ ఎస్ఏసీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ

విశాలాంధ్ర, అనకాపల్లి : సాంకేతికత వేగంగా పెరుగుతున్న తరు ణంలో నిరంతర అధ్యయనానికి యువత సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ సలహా కమిటీ (ఈఆర్‌సీ ఎస్ఏసీ) సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పిలుపు నిచ్చారు. ప్రపంచ యువ నైపుణ్యదినోత్సవం సందర్భంగా బుధవా రం నరసింగరావుపేటలోని నెక్స్ మేన్‌పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్ కార్యాలయంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ సంఘటన్ ఆధ్వర్యంలో 'ఏఐ, డిజిటల్ నైపుణ్యా ల ద్వారా యువత సాధికారత' అంశంపై జరిగిన అవగాహన సద స్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జూనియర్ల నుంచి కూడా నేర్చుకునేందుకు వెనకాడొద్దని హితవు పలికారు. కృత్రిమ మేధ వచ్చాక కొత్త ఉద్యోగాల సృష్టి ఊపందుకుంటోం దన్నారు. సృజన, నైపుణ్యాలున్న యువతకు ఏఐ రంగంలో ఉపాధి 68 శాతం పెరుగుతుందన్నారు. చాట్ జీపీటీ తర్వాత ఇతర జనరేటివ్ ఏఐ వ్యవస్థలు వచ్చాక ఉద్యోగాల్లో వచ్చిన మార్పులపై యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందన్నారు. 2032 నాటికి కృత్రిమ మేధ సృష్టించే ఉద్యోగాల సంఖ్య 36 శాతం పెరుగుతుందన్నారు. ఈ సదస్సులో నెక్స్ మేన్‌పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్ సీఇవో పిళ్లా రమేష్‌బాబు, భారతీయ జనతాపార్టీ కిషాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంతిన భక్త సాయిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన

యస్.రాయవరం ఎంపీపీ ఎన్నిక వాయిదా

-ఎన్నికకు హాజరు కాని ఎంపీటీసీలు -నేడు మరల ఎన్నిక నిర్వహణ

విశాలాంధ్ర, యస్ .రాయవరం : స్థానిక మండల ఎరిషత్ అధ్యక్షునిగా ఎన్నిక వాయిదా పడింది .ఎన్నికల అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మనో రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు సమావేశ మందిరానికి ఎన్నికల అధికారి వచ్చి సమావేశం ఏర్పాటు చేయగా ఎంపీటీసీలు ఎవరూ రాలేదు. మండలంలోని 21 ఎంపీటీసీ స్థానాలు గాను 20 మంది సభ్యులు ఉన్నారు .అందులో వైసిపి 16 టిడిపి 3 జనసేన 1 వైసీపీ నుంచి ఒకరు కొద్ది నెలల క్రితం టిడిపి చేరారు. ఇటీవల ఎంపీపీ వెంకటలక్ష్మి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావుకు ఇంచార్జ్ ఎంపీపీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే .ఎన్నికల కమిషన్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించాలని ఆదేశించడంతో బుధవారం ఎన్నిక ఏర్పాట్లు చేయగా ఏ పార్టీకి చెందిన సభ్యులు కూడా రాకపోవడంతో ఒంటిగంట వరకు వేచి చూసి ఎన్నికల అధికారి వాయిదా వేసినట్లు వెల్లడించారు .మరల గురువారం ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం మధ్యవర్తిత్వం పై 1కె ర్యాలీ

విశాలాంధ్రబి అనకాపల్లి: హైకోర్టు ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వంపై అవగాహన, ప్రచార 1 కె ర్యాలీ నిర్వహించినట్లు పదవ అదుపు జిల్లా జడ్జి, జిల్లా ఎం ఎల్ ఎస్ సి చైర్మన్ వి. నరేష్ తెలిపారు.మధ్యవర్తిత్వం రాజీ పథక సంఘం వారి అధర్యంలో పట్ట ణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి,(సీనియర్ డివిజన్) పి.నాగేశ్వరరావు, అడిషనల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) జి .రామకృష్ణ ,ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి .ధర్మారావు, ఒకటవ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏ. రమేష్. రెండవ అడిషనల్ సివిల్ జడ్జి శ్రీమతి బి.వి. విజయ లక్ష్మి, మూడవ అడిషనల్ సివిల్ జడ్జి (జూని యర్ డివిజన్) శ్రీమతి నికితా సెంగర్, బార్ అసోసియేషన్ అధ్యక్షు లు పిల్లా హర శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి. రమణ, వైస్ ప్రెసిడెం ట్స సుంకర శ్రీనివాసరావు, ట్రైన్డ్ మీడియేటర్స్ మైఖేల్ , పీవీఎస్ జై. మోహన్ రావు , ఆడవ సుధాకర్, ఎం. జె వి. ఎస్. కుమార్ , బా ర్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర,యలమంచిలి : అనకాపల్లి జిల్లా ఎస్ పి తుహిన్ సిన్హా వార్షిక తనిఖీల్లో భాగంగా యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ ను బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఎస్ పి ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. ధనుంజయ రావు, ఎస్ఐ కె. సావిత్రి మొక్కలు అందిస్తూ స్వాగతం పలికారు. తదుపరి ఎస్ పి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల ప్రస్తుత దర్యాప్తు స్థాయిని తెలుసుకున్నారు. గ్రేవ్/నాన్-గ్రేవ్ కేసుల నమోదు నుండి కోర్టు డిస్పోజల్ వరకు ఫైళ్ళను విస్తృతంగా పరిశీలించారు. అలాగే చార్జ్‌షీట్ దాఖలు చేసిన కేసుల్లో ట్రయల్ త్వరితగతిన పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు/డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచా లని, ప్రజల్లో అవగాహన పెంచి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రోత్సహించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్ నుండి కోర్టు డిస్పోజల్ వరకు ప్రతి కేసును అప్డేట్ చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై కేసులు నమోదు చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ, మహిళలకు భరోసా కల్పించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరు నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి అని సూచించారు. . ఈ తనిఖీలో యల మంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, యలమంచిలి టౌన్ ఎస్ఐ కె.సావిత్రి, ట్రాఫిక్ ఎస్ఐ బి.రామకృష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.